"నేను చూస్తున్నాగా- ఈ మధ్యతరగతికి చెందిన ఉద్యోగుల్లో. ఆ మాటకొస్తే పైతరగతికీ, కింది తరగతికి చెందినవాళ్ళలోనూ కావొచ్చును. కానీ నా అనుభవం సంగతి చెబుతున్నాను సుమండీ- ఈ మధ్యతరగతి ఉద్యోగులలో కన్పించే ఒక అసంగతమైన విషయం యేమంటే- అసంగతమైన విషయాలు యెన్నో వుండొచ్చు. నేను తరచూ గమనిస్తూ వచ్చినసంగతి చెబుతున్నాను. మిగతా విషయాలు మన క్రప్రస్తుత మనుకోండి. సంగతి యేంటంటే-"

# కామెడీ ఆఫ్ ఎర్రర్స్

తలుపవతలి నుంచి కేక విన్పించింది- "పోస్ట్-"

లేచి కిటికీ దగ్గరకెళ్ళేను. మా ఆవిడ పుట్టింటి కెళ్ళింది-రిజల్టు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను.

పోస్ట్‌మాన్ యిప్పుడే కాంపౌండ లోకి వచ్చినట్లున్నాడు. కింద వరసలో యిళ్ళన్నీ చూసొచ్చేసరికి టైంపడుతుంది

ఈ పోస్ట్‌మాన్ కొత్తగా వచ్చేడు యిటీవలే. నే నుంటూన్న ఈ కాంపౌండ్‌లో నా పేరు గలవాళ్ళు ముగ్గురుండే వారొకప్పుడు నాతో సహా — ఇనీషియల్స్‌లో కూడా మార్పులేదు. విచిత్రం కదూ?

ఒకే పేరుతో మొత్తం ముగ్గురం వుంటూన్న సంగతి నాకు చాలా చిత్రమైన విధంగా తెలియవచ్చింది. గుర్తొచ్చినప్పుడల్లా నవ్వొస్తూంటుంది నా చుట్టుకు నాకు- మన్నామధేయుల సంగతేవిటో తెలియదుగాని.

*　　*　　*

ఒకసారి పోస్ట్‌మాన్‌వచ్చి ఎంతో

---

శాస్త్రజ్ఞులకు కూడా హాస్యాస్పదమైన మూఢ నమ్మకాలుండటాన్ని పరమ హాస్య ధోరణిలో చెప్పిన 'పరబ్రహ్మ ప్రళయం!'

---


మృదువుగా నెమ్మదిగా మా పోర్షన్ తలుపు తట్టేడు పుటైడు నిద్రలో వున్నానేమో చాలా సేపటివరకు మెలకువ రానట్టుంది. "చాల సేపట్నుంచి పిలుస్తున్నాను సార్" అన్నాడు పోస్ట్‌మాన్ చిర్నవ్వుతో.

"అట్లాగా! సారీ- నైట్‌షిఫ్ట్‌లో ఉన్నానోయ్- పిచ్చి నిద్ర పట్టేసింది" అన్నాను యిబ్బందిగా ముఖంబెట్టి - నేనెప్పుడూ పోస్ట్‌మాన్‌ని ప్రసన్నంగా వుంచుతాను.

"ఫరవాలేద్సార్ - నాకు తెలవదా సార్" అన్నాడు అతనూ వెంటనే నాతో అంగీకారం కనబరుస్తూ.

ఆ వెంటనే చిరునవ్వు ముఖం పెట్టి - నిద్రముఖాన్నింకా పూర్తిగా మాయనీయకుండా- కొంచెం ఉదాసీనంగా అన్నాను "ఏమిటిసంగతి- ఏవైనా రెజిస్టర్స్ ఉన్నాయా?"

"అబ్బే-లేద్సార్" చిత్రంగా ముఖంపై చిరు విచార, ఆశ్చర్య, మందహాసాల్ని



'కృష్ణ'

గ్రూప్ డాన్స్ చేయించి అన్నాడు పోస్ట్‌మాన్—"ఎం. వో."

మనస్సులో వొక్క గెంతు గెంతిన సంతోషాన్ని బయటికి కనపణ్నీయకుండా ఒక మొట్టుమొట్టి కాజువల్‌గా అన్నాను. "ఏదీ—ఎక్కడ సంతకం?"

నేను సంతకం పెట్టి ఫారం అతనికిచ్చి అతని చేతిలోని డబ్బు తీసుకున్నాను.

"చూసుకోండి సార్—నాలుగొందలు" అన్నాడతను.

"ప్చ్-ఫరవాలేదు" చప్పరించేసి జేబులోకి నెట్టేసేను డబ్బుని—తరువాత చొక్కా జేబులోంచి రెండ్రూపాయల్నోటు తీసి అతనికిచ్చేను.

"ఎందుకు సార్ !?"- ఎపోలజిటిక్‌గా నవ్వుతూ పుచ్చుకుని ఆ మూడు మెట్లూ వొక్క గెంతులో దూకి అంతర్ధానమైనాడు పోస్ట్‌మాన్ - పేరేంటో వుండింది....

తలుపులు మూసి సిగరెట్ వెలిగించిం తర్వాత గానీ వివరం చూళ్ళేదు నేను. తీరా చూద్దునుగదా మావూరికీ మనియార్డరు పంపిన వూరికీ మూడు జిల్లాల దూరం-! పంపిన వ్యక్తి పేరు చూసేను- 'హనుమాన్లు' అనుంది. మా బావమరిదే-కానీ, "ప్రియమైన అల్లుడికి చిరాయువులుగా దీవించి-" అంటాడు-! "వీడికప్పుడే యింత పరధ్యానమేంటి!" అనుకున్నాను.

డబ్బున్నాక చేతిలో నిలుస్తుందా మరి, రెండురోజుల్లో- మా ఆవిడా, పిల్లలూ యింట్లో లేరుకూడా. రెండ్రోజుల్లో వంద పైచిలుకు ఖర్చయినయ్! ఆ తరువాత నాకు మళ్ళీ డే షిఫ్ట్ ప్రారంభం.

మొత్తానికి వారం తిరక్కుండానే వచ్చి పట్టుకున్నాడు మన్మథుడు. "బ్రహ్మప్రళయంమీద యివ్వాళ దొరికేరు మాస్టారూ! ఆ మొన్నటినుంచే చూస్తున్నాను మీ కోసం. ఇహ నీలోపున నాకు నైట్‌షిఫ్ట్ మొదలైంది. మొత్తానికి దొరికార్లెండి."

ఒక్కలా ఆనందపడిపోతూన్న ఈ 'పరబ్రహ్మప్రళయం' యెవరా అని విస్తుపోతూ కొంచెం రిజర్వ్‌.స్వల్పంగా చిరునవ్వూ మిక్స్‌చేసి అతనికి సర్వ్‌చేశాను—ఒక్కణ్నే వున్నానేమో యిహ కాఫీ సర్వ్ చేయడం పెట్టుకోలేదు- "అయాం సారీ—మీరెవరో మ్-మ్మరి- నేను గుర్తుచేసుకోలేకపోతున్నాను-"

కొంచెం విముఖంగానే నాచేతినతనికి అందించేను 'షేక్‌హాండ్' కోసం. షేక్‌చేసి ఉడుంపట్టు పట్టేడు- వాపసు చేసే ఉద్దేశ్యం లేనట్టు కన్పించేడు- "ఊడబీకి కూడాగానీ పట్టుకుపోడుగద కొంపదీసి!" అన్పించిందతన్ని చూస్తే।

చొరవగా నవ్వుతో జబ్బ నొప్పి పుట్టేలా వొక్కలా వూపేస్తూ అన్నాడతను- "అయ్యా మహానుభావా నువ్వే నేను!"

ఏమిటీ 'త్వమేవాహం' ఉగంతం అనుకుంటున్న నా తెలివి తక్కువకి పకపకా నవ్వుతూ తనపేరు చెప్పేడు. యం. పరబ్రహ్మం "అర్జంటుగా డబ్బు అవసరం వుండి మా మావఁగారికి రాసేను. టెలిగ్రాం మనియార్డరుద్వారా నాలుగొందలు పంపమని. ఆ డబ్బు కాస్తా మీరు చెక్కేసుకెళ్ళేరు."

తెల్లముఖంవేసి "ఉండండి మీ మామగారి పేరు?" అనడిగేను.

"హనుమాన్లుగారు-" చెప్పి యింకా నా ముఖాన కత్తిగాటు పెట్టడం తనకిష్టం లేనట్లు నవ్వి అన్నాడు యం. పరబ్రహ్మం - "ఏంటలా చూస్తున్నారు. ఏం ఫరవాలేదు లెండి- ఇలాంటివి జరుగుతూనే వుంటయ్. ఏది మరీ ఆ డబ్బు-?"

ఆ విధంగా తెలిసిందొక నేమ్‌సేక్ సంగతి - మిగిలిన డబ్బు తీసుకుని ఖర్చయిన డబ్బు వాయిదా పద్ధతిలో తీసుకున్నాడు పాపం- ఎవడి మామ డబ్బో ఎవడల్లుడో ఖర్చుబెట్టుకోవడమంటే యిదే మరి-

రెండో మన్మథుడి పరిచయం యింకా విచిత్రమైన పరిస్థితుల్లో జరిగింది. ఆ సంగతీ చెబుతాను.

ఒక మారిలాగే స్వయం ప్రేరిత కాఫీ చప్పరిస్తూ- వాళ్ళ కాంతంగారి చేతిలో మునిమాణిక్యంగారి అగచాట్లు చదువుతూ కూర్చున్నాను. ఇదీ పై సంఘటన జరిగిన కొద్దిరోజులకే- మా ఆవిడ యింట్లోలేని రోజులే అవీ- ఉంటే కాసిని అగచాట్లు పడవలసొచ్చేదే!

పైన చెప్పిన పోస్ట్‌మానే- ఎంచేతో నేనంటే ఒక రకమైన సాఫ్ట్ కార్నర్ పడిపోయినట్లుందతని మనసులో. "పోస్ట్" అనే అతనికేక కాంపౌండ్‌లో వినగానే కిటికీలోనుంచి తొంగిచూసే నన్నుచూస్తే ఏదో వొక ఉత్తరం యివ్వలేకపోతే జాలి కలిగేదో, యేమో నిస్సహాయుడిలా సానుభూతితో నవ్వేవాడు. ఉంటేమాత్రం బోలెడు హుషారుతో కిటికీ దగ్గరికి వచ్చేసేవాడు.

ఆ రోజు నేను కిటికీ దగ్గరికి వెళ్ళే లోపునే అతను వచ్చేశాడు - ముఖం నిండా నవ్వుతో. "సార్ స్వీట్ వుందా సార్. ఉంటే తెండి" అన్నాడు.

"ఏవిటోయ్ సంగతి భద్రయ్యా?" అన్నాను అది—యిప్పుడు గుర్తుకొచ్చింది. భద్రయ్య! అదీ అతని పేరు—భద్రయ్య

"చాలా విలువైన ఉత్తరం తెచ్చేను సార్" అన్నాడు భద్రయ్య.

ఇహ మరీ కిటికీ దగ్గర్నే నిల్చోబెట్టి మాట్లాడితే బాగుండదని తలుపు తెరచి "రావోయ్ లోనికి" అన్నాను. విలువైన ఉత్తరంగురించి వూహిస్తూ.

లోనికివచ్చి కుర్చీ చూపితే "ఫరవాలేద్సార్" అని తనచేతిలోవున్న దొంతరలోనుంచి చప్పున బయటికి తీశాడు ఉత్తరాన్ని.

గుప్పున గుబాళించింది సెంటు అతని చేతుల్లోంచి - అదే ఆ ఉత్తరంలోంచి.

ఉత్తరం అందుకున్నాను. మాంచి సెంటువాసన! కవరుమీద ఫ్రమ్ అడ్రస్ లేదు. దస్తూరీనిబట్టి గుర్తు చేసుకోలేకపోయాను. ఎవరిదగ్గర్నించో? ఇంతకు ముందు జరిగిన సంఘటన దృష్ట్యా ధైర్యం చేసి చప్పున చింపలేకపోయాను.

"భద్రయ్యా ఇది నా ఉత్తరం కాదేమోనోయ్" అన్నాను.

త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కాతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేపనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్మందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG

"అదేంటి సార్. మీదే. అమ్మ రాసుంటాను. ఏదో మంచికబురు వుందనుకుంటా" అని తటపటా యిస్తున్న నాకేసి చూసి నిట్టూర్చి నా అర్భకత్వానికి గావాల్న "చింపిచూస్తే తెలుస్తుందిగా సార్" అని సులభసూత్రం చెప్పి. స్వీట్ మరిచి వెళ్ళిపోయినాడు.

నేమ్‌సేకని పిలిచి చూసుకోమనవచ్చుగానీ కొంపదీసి 'వామప్' ధోరణిలో శ్రీమతి రాసిన ఉత్తరం గానీ అయితే !?

మొత్తాని కెవరో వాకరు కవరు చింపంది ఉత్తరం సంగతి తెలిసేందుకు వీల్లేదు- చాలాసేపు తటాపటాయింపు తరువాత ధైర్యంచేసి అనుకున్నాను- మిగతా సంగతులు తరువాత. ముందు—ఫస్టకమ్ ఫస్టసర్వ్డ్- చించేను కవరు.

చదివేను మహాప్రభో ! చదివేను !

మా ఆవిడెందుకు ప కొస్తుందీ. పైగా వామప్‌కాదు. బాయిల్డప్ ధోరణిలోవున్నది రెండున్నర పేజీల వుత్తరం. కిందపేరు జూసి నాదికాదని కన్‌పర్మ్ చేసుకుని తేలికపడ్డవాడిలా నిట్టూర్చేను. నిట్టూర్చి మా ఆవిడ వూళ్ళో లేనప్పుడీ సంఘటన జరిగినందుకు నన్ను నేను అభినందించుకున్నాను ఉత్తరం మన్నామధేయుడిదే—


ఆ తరువాతగానీ బుర్ర పనిచెయ్యలేదు. మన్నామధేయుడికి పెళ్ళై ముగ్గురాడపిల్లలు కూడాను. అదనపు యింక్రిమెంట్ తీసుకోవడమా, మరోఛాన్స్ చూడటమా అని ఆలోచిస్తున్న వాడిలా మాట్లాడేడు కూడా ఓసారి నాతో.

ఉత్తరం అతనిదై వుండటానికివీల్లేదు. ఎందుకంటే ఆ ఉత్తరాన్ని మళ్ళీ మళ్ళీ అధ్యయనం చెయ్యగా ఒక కీలకమైన వాక్యం దొరికింది. ఆ క్లూ ప్రకారం ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవడానికి ఆరు నెల్ల ఛాన్స్ మాత్రమే వుంది. కవరుపై అక్షరునిగా ఉన్న ఆ అజ్ఞాత వీరునికి-తరువాత భిన్నంతో సహా తప్పదు.

అప్పటికా చిరునామాధేయులం యిద్దరమే కనుక అతనిక్కూడా ఒకసారి చదివే అవకాశం యివ్వడం న్యాయమూ—నైతిక బాధ్యతా అన్పించి ఉత్తరం పట్టుకెళ్ళి అతనికిచ్చేను. వాళ్ళావిడ ఇంట్లో వున్న సంగతి తెలియక. "సారీ పరబ్రహ్మంగారూ— మళ్ళీ ఓ ఖరీదైన పొరపాటు జరిగిపోయింది. మనం మన పేరు చివరన ఏదైనా గుర్తు తగిలించుకోవాలి" అంటూ.

భగవంతుడంతో యింతో సమయస్ఫూర్తి యిచ్చేడు గనుక పరబ్రహ్మంగారా ఉత్తర పఠనానికి ఉపక్రమించక ముందే వెళ్ళొచ్చేశాను.

పాల్ నురుగల
సైన్యం రావాలి !
మురికిపై దాడిని
చేయాలి !!




మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి ! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి !! మురికి జిడ్డు మరకలతో ఇవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.



మురికిని నాశనంచేసే కోట్లాది నురుగుల బుడగలు యిముడ్చుకున్నదే—పాల్ డిటర్జెంటు బిళ్ళ.

ఉత్పత్తిదారులు :
అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

Sista's UPL-25A-81-Tel

నేనిట్లావచ్చి ఇంటి తలుపు తెరిచానో. లేదో ఫుట్‌బాల్‌లా వచ్చి పడ్డాడు పరబ్రహ్మం

"అయ్యో ప్రళయం జరిగిపోయింది మహానుభావా. ఇంకా నయం ఉత్తరాన్ని నా ముఖాన పడేశావు చూడమని. అసలు శాల్తీని పంపించిన వాడివి కాదు!" రొప్పుతూ అన్నాడు.

నేను నోరు తెరిచేను. "అట్లాగా? అన్నట్లు మీ శ్రీమతి పేరేంటన్నారు?"

"సుగుణా పరబ్రహ్మం. ఇంకానయం ఉత్తరం ఆవిడకంట పళ్ళేదు" భుజాలప్పళించేడు పరబ్రహ్మం.

"అంటే మీరూ, నేనూకాక తృతీయ పురుషఎవరో వున్నారన్నమాట యిదే కాంపౌండ్‌లో."

ఇద్దరం కలిసి పావుగంట పాటు వెతికి యిటీవలే ఈ వూరికి ఉద్యోగమై వచ్చేట్ట. ఆ తృతీయ పురుషని గాలించిపట్టుకున్నాం.

"నమస్కారం. మేం రావచ్చునా మహానుభావా?" అన్నాడు పరబ్రహ్మం కిటికీలో నుంచి తృతీయ పురుష గదిలోకి చూస్తూ.

అతనులిక్కిపడి చప్పున చేతిలో పుస్తకాన్ని కనపణీయకుండా యత్నిస్తూ "ఎవరు కావాలి మీకు?" అన్నాడు.

"ఇంకెవరు మీరేనండీ పరబ్రహ్మంగారూ." అన్నాడు వినోదంగా నవ్వుతూ పరబ్రహ్మం.

విసుపోతూ వచ్చి తలుపు తీశాడు తృతీయ పురుష.

"వీరి పేరు యం. బ్రహ్మ. అదే యం పరబ్రహ్మంగారు. నా పేరూ యం పరబ్రహ్మమే. మీతో ఏదో ఒక రూపేణా పరిచయమువుతున్నందుకు సంతోషంగా వుంది యం పరబ్రహ్మంగారూ"

తృతీయ పురుష నోటితో చూస్తూండిపోయినాడు కుర్రాడే. పట్టుమని పాతికేళ్ళు దాటేయో. లేదో "రండి— రండి కూర్చోండి" అన్నాడతను కుతూహలంగా తేరుకుని.

"లేదులెండి అటువంటి అవకాశంలేదు. అన్నట్లు పరబ్రహ్మంగారూ మీకు పెళ్ళయిందా?"

కొంచెం సిగ్గుగా నవ్వుతూ "యింకా లేదండీ" అన్నాడు తృతీయ పురుష.

ద్వితీయపురుష కొంచెం ముఖం చిట్లించి అన్నాడు. "ఉత్తరాన్నిబట్టి నేనూ అదే అనుకున్నాన్లెండి ఇహ నావ వీల్లేదనుకుంటా. ఇదేదో పొరపాటున 'మా' అడ్రసు కొచ్చింది చూడండి."

అతనా ఉత్తరం తీసుకుంటూనే మేమిద్దరం బయటపడ్డాం.

ఆ తరువాత మూడురోజుల్లో ఖాళీచేసి వెళ్ళిపోయాడు తృతీయ పురుష.

అప్పట్నించి ఉత్తరాల విషయంలో బహు జాగ్రత్తగా ఉంటూ వస్తున్నాం. పరబ్రహ్మం మంచి మిత్రుడైనాడు. మేం జోక్స్‌కూడా చేసుకుంటున్నాం ఒకరిఖరీదుమిద మరొకరం.

ఒక మారతన్ని అడిగేను "అన్నట్లు మీకు పిల్లలెందరు?"

వెంటనే మీటనొక్కినట్లు తల వేలాడేశాడుపరబ్రహ్మం"ముగ్గురాడపిల్లలండి బాబూ-" అన్నాడు నీరసంగా నవ్వుతూ.

"ఎందుకలా నీరసపడుతున్నారు?" విస్తుపోతూ అన్నాను— "ఈ రోజుల్లో పెద్ద తేడా ఏమీ లేదండీ. నన్నడిగితే ఆడపిల్లలే బెటర్. పెద్దయ్యాక తలిదండ్రుల పట్ల చాలా ప్రేమాభిమానాలు చూపిస్తారు. ఈ కుర్ర వెధవలున్నారు చూడండి. మీరెంత చేసినా వాళ్ళకి కృతజ్ఞతా ధోరణి వుండదు.

"ఆఁ నా బొంద" కొంచెమంటే కొంచెం నవ్వుతో అన్నాడు పరబ్రహ్మం.

"అవొచ్చుగాక" నేనన్నాను. "కానీ నే చెప్పేది పరమ సత్యమని అనుభవగతంగా గ్రహిస్తారు చూడండి మీరు."

"ప్చ్" అన్నాడు పరబ్రహ్మం. "చూద్దాంలెండి.... అన్నట్లు మీ సంగతి చెప్పేరు కాదు మరి?"

నేనూ ముఖం వేలాడేసి అన్నాను. "నాకు ముగ్గురూ మగపిల్లలేనండీ."

కనుబొమ లెగురవేశాడు పరబ్రహ్మం. "ఉహూఁ! ఇంక్రిమెంట్లు తీసేసుకున్నారా మరి?"

"లేదండి- అసలు రెండింక్రిమెంట్స్ తీసుకోవాలని మా ఆవిడ ప్రొపోజల్- నాకేమో ఒక ఆడపిల్లని కనాలని- అదే- మన" సరిజేసుకుంటూ అన్నాను- "ఒక ఆడపిల్ల కావాలని ఆపేక్ష. భగవంతుడు కరుణించలేదు మరి!"

"చిత్రంగా వుందండీ" అన్నాడు పరబ్రహ్మం.

"ఉగ్ర చిత్రంగా అంటారేవిటి? తెలుగు చిత్రంగా" అని నే ఒక మోస్తరు జోక్ చెయ్యగానే కెకు కెకు కెకు మని నవ్వసాగేడు పరబ్రహ్మం.

నవ్వి అన్నాడు— "ఏమైనా అదృష్ట జాతకులే. సుభ్భరంగా ఇంక్రిమెంట్ తీస్కోండి."

"ఎందుకండి ఓ ఫార్ములా సంపాదించేను. ఈ సారి తప్పకండా ఆడపిల్లే." ఒక చిన్న బ్లఫ్ విసిరేను.

"ఏమిటి? ఖచ్చితంగానే? ఎట్లా?" దిక్కుతోచలేదు. "చెబుతా" సిగరెట్ వెలిగించి తాత్సారం చేశాను.

పరబ్రహ్మం వెళ్ళే మూడ్‌లో లేడు. ఏదో కిటుకును నాదగ్గర్నుంచి సంపాదించనున్న వాడిలా ఒకటే మథనపడుతున్నాడు.

నర్వస్‌గా సిగరెట్ పీలుస్తూ కూర్చున్నాను. పరబ్రహ్మంగారికేం చెప్పాల్నా అని ఆలోచిస్తూ 'నెరకబోయి పూబిలో ఇరుక్కుపోయాను' అనుకుంటూ.

పరబ్రహ్మమే సాయపడ్డాడు. "ఏంవయినా కిటుకుగాని సంపాదించారేంటీ?"

మరే నన్నట్లు తలూపేను కమలహాసన్ను స్మరించుకుంటూ.

కుర్చీ దగ్గరికి లాక్కుని కూర్చున్నాడు పరబ్రహ్మం "ఎవరు చెప్పారేంటీ?" అని గద్దించినట్లు విన్పించేడు

"ఆ మధ్య.... అదే.... ఆ మధ్య-" బిక్కమొగంవేసి అన్నాను "భద్రాచలం వెళ్ళినప్పుడు.... వో.... కోయదొర చెప్పేడు."

"ఎట్లా!!" నమధికోత్సాహంతో కుర్చీ యింకా ముందుకు జరపడానికి స్థలం లేక నిరుత్సాహపడ్డాడు పరబ్రహ్మం. "ఈ కోయ దొరలున్నారు చూశారూ. ఉత్త నమ్మక ద్రోహులనుకోండి. ఎన్నిసార్లు మా యింటికి వొచ్చి ఒకటీ రెండూ-దండుకు పోయినారనుకుంటున్నారు. ఒక్కనాడూ యిట్లాంటి కిటుకులు చెప్పి చచ్చేరుకాదు, దొంగవెధవలు" పళ్ళు కొరికి తృప్తిపడి అన్నాడు. "మనం వెస్ట్ వెస్ట్ అని పడిచస్తున్నాంగానీ మన నేటివ్ సిస్టమ్స్‌లో చాలా సుళువులూ. చిట్కాలూ వున్నాయండీ."

"ఒక్కోసారి అవి పని చేస్తాయ్ కూడా?" అన్నాను.

"ఇంతకీ యేమన్నాడు కోయదొర?" పరబ్రహ్మం ప్రశ్నల స్ట్రాటజీ మార్చి ఎస్సేసైపునుంచి ఆబ్జెక్టివ్ సైపుకి వొచ్చేస్తున్నాడు.

యాష్ట్రే అందుకుని సిగరెట్ నుసిదులిపి నిట్టూర్చి అన్నాను. "ఇప్పుడు కాదులెండి మధ్యాహ్నంపూట యెవరికీ ఈ విషయం చెప్పగూడదని కోయదొర ఆన."

పరబ్రహ్మం నిరాశపడలేదు- "నేననుకుంటూనే వున్నా. మీరు తటపటాయిస్తున్నప్పట్నించే నేననుకుంటున్నా. కోయదొర ఆనయేమీ లేకుండా ఎలా వుంటుందబ్బా అని" తరగని ఉత్సాహంతో అన్నాడు- "సాయంత్రం రానా?"

నెమ్మదిగా "ఊఁ- సాయంత్రం.... వస్తా-నంటా-రా? అన్నట్లు వూళ్ళో మీ శ్రీమతి ఉన్నారా?" అన్నాను.

ఉన్నారన్నట్లు తలూపేడు పరబ్రహ్మం.

ధోరణిచూస్తే సాయంత్రం నా దుంప తెంచడానికి తొందరగానే వచ్చేట్లున్నాడు.

ఎందుకైనా మంచిదని ఓ క్లాజ్ పడేశాను "అన్నట్లు దీనికి కవల అరటిపండ్లు కావాలండోయ్" ఆ మూలంగానైనా రెండు రోజుల టైం దొరకొచ్చునని అనిపించింది.

ఓ మారు సూటిగా నా కళ్ళలోకిచూసి "కవల అరటి పండ్లెందుకూ ? కవలల కోసం చెప్పిన సూత్రమా యేం కర్మ :" అన్నాడు పరబ్రహ్మం.

"లేదులేదు. సింగిల్ మొగపిల్లాడి సూత్రమే" ధైర్యంగా అన్నాను

"చెపొ్పద్దూ" మళ్ళీ కొంచెం వాముప్ అవుతూ అన్నాడు పరబ్రహ్మం- "నాకు కొద్దికాలంగా లోలోన అనిపిస్తూనే వుందండీ పరబ్రహ్మంగారూ లేకపోతే మా ఆవిడ కాస్త గొడవచేసిందా యింక్రిమెంట్ తీసుకొమ్మని. నాకుమాత్రం యిన్‌ట్యూటివ్‌గా యేదో అలా అలా అనిపిస్తూనే ఉండింది-"

ఇరుకుమూలలో పడిపోతున్నా నన్న బెంగతో "ఇవ్వాల్టి పేపరు చూసేరా ?" అన్నాను టాపిక్ మార్చగలనేమోనన్న దురాశతో.

"ఆహా ! ఇద్దరాడపిల్లల తరువాత వో సిద్ధుడిచ్చిన పండుతిని మగపిల్లాణ్ణికన్న వుదంతమేనా ? చూశాను– చూశాను."

ఆ రోజిహ పరబ్రహ్మం నుంచి తప్పించుకోడానికి- "కొంచెం అర్జంటు పనుంద"ని బయలుదేరేను బయటికి. అంతటితో వూరుకోకుండా సాయంకాలం పరబ్రహ్మం వచ్చేసేలోపలే నైట్‌షిఫ్ట్‌కి పరిగెత్తేను ఆ పోవటం మూణ్నాలుగు రోజులు పరబ్రహ్మం కంటపళ్ళేదు.

అయిదోరోజు ఆఫ్. బాగా అలసటగా వుండి ధైర్యంచేసి యింట్లోనే మంచంమీద వాలిపోయాను, ఉదయం పదకొండింటికి.

సాయంత్రం అయిదింటికి తలుపు కొడ్తూన్న చప్పుడుకి మెలకువ వచ్చింది. పరబ్రహ్మమే అయ్యుంటాడు అనుకుని బిక్క మొగం వేసుకుని వెళ్ళి తలుపు తీశాను.

మా హోం మినిస్టర్‌గారు పిల్లల్తోసహా ప్రత్యక్షం మర్నాటినుంచి స్కూల్స్.

వంటగదీ సామాన్లకొట్టూ రీవోపెన్ చేసి ఆవిడ యిచ్చిన లిస్ట్ పట్టుకుని బజారుకి బయలుదేరేను.

గడపదాటుతున్నాను- ఆవిడ అన్నది. "అన్నింటికీ తలూపి వెళ్తున్నారు ఆ పసుపూకారం ఏ షాప్‌లో తెస్తారు ?"

"మన కిరాణా షాపులో కాదూ ?" అమాయకంగా అడిగేను.

"నా ఖర్మ-" నవ్వుతూ తల పట్టుకుందావిడ. "జాగ్రత్తగా వినండి. మెయిన్ రోడ్డంటా వెళ్ళండి. జంటరోడ్లు వస్తాయిగా- అవి దాటితే 'కళామతల్లి' సినిమా హాలు-కొంచెంపోయాక లెఫ్ట్‌కితిరగండి- లెఫ్ట్‌కి మరిచిపోకండి-లెఫ్ట్‌కి తిరిగి పదడుగులు వేస్తే బోర్డ్ కనిపిస్తుంది 'పసుప్‌కార్' అని ఆ షాపులో తేండి పసుపూ, కారమూ- ఏంటో ? తలూపేస్తున్నారు గుర్తుంటుందా ?"

తలూపేను.

"తలూపటంకాదు ఏదీ చెప్పండి ?" నవ్వుతూ గద్దించింది.

జాగ్రత్తగా చెప్పబోయాను "మెయిన్ రోడంటా వెళ్తే ముందుగా జంట అరటి పండ్లొస్తాయి. అవి తినేసేక-"

"అయ్యో రామ !" నవ్వాపి కంగారు పడసాగింది ఆవిడ. "ఏవిటండీ జంట అరటి పండ్లంటున్నారు. ఏమైంది మీకు ?" దగ్గరికొచ్చి చెయ్యిబట్టి కుదిపింది.

వెంటనే పరబ్రహ్మం సిండ్రోమ్ నుంచి బయటపడి అన్నాను. "అదేలెత్తూ-




మీరు నిత్యంప్రేమించే సువాసన
లావణ్యా
బ్యూటీ టాల్కమ్ పౌడర్
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

కొత్త ఇతివృత్తాలను ఎన్నుకొని వెరైటీ నవలలు రాసే
మల్లాది వెంకట కృష్ణమూర్తి
రచనలు






12·00 • 12·00 • 12·00
నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్. విజయవాడ-520002



"ఇంతకీ కవల అరటిపండ్లు కావాలిగదా మరి."

"వెతికి వెతికి మొన్న సంపాదించే నండి. మీరు కనబడక పోతిరి."

"తొందరేముందీ" బతుకుజీవుడా అను కుంటూ అన్నాను "తరువాత చూదాం."

తమాషాగా పెద్దగా నవ్వేడు పర బ్రహ్మం "మేష్టారూ ఈ పరబ్రహ్మన్ని అంత తేలిగ్గా కొట్టిపారెయ్య లేరండోయ్" అని చేసంచిలోనుంచి కవలరటిపండ్లు తాజావి ఒకటికాదు- రెండుకాదు- మూడు తీసేడు బయటికి- "ఇహ చెప్పండి-"

వాలి కూర్చున్నవాణ్ణల్లా లేచి నిటారు నిలువున కూర్చున్నాను. మొత్తానికి అసాధ్యుడే పరబ్రహ్మం అనుకుని ఉప దేశం మొదలుపెట్టేను- "చూడండి వెళ్ళ గానే స్నానం అదీచేసి శుభ్రంగా ఉపక్ర మించండి.... ముందుగా ఈ జంట రోడ్లున్నయ్ చూశారూ-"

"జంటరోడ్లూ-? జంటరోడ్లేంటీ?" ఆశ్చర్యం ప్రకటించి అంతలోనే పకపక నవ్వి "ఓహో! ఉత్ప్రేక్షలో మాట్లాడ్తు న్నారా!" అన్నాడు పరబ్రహ్మం "సరే యేం చెయ్యమంటారు?"

"ముందు వాటిని తినాలి."

"నేనా?" అప్రయత్నంగా వింటూ అన్నాడు పరబ్రహ్మం.

"కాక నేనా?" అన్నాను కొంచెం విసుగు నటిస్తూ- "నిస్సందేహంగా మీరే తినండి తిన్నాక.. తిన్నాకా?" సాగ దీస్తూ చెప్పుకుపోయాను "తిన్నాకా-కి.... రా.... ణా.... షాపులో."

"ఏమిటీ! ఏకంగా కిరాణా షాపు లోనే?"

"అబ్బెబ్బే! ప్చ్.... అదేనండి.... మన.... మ.... నా....ఆఁ. కళామందిర్! కళా మందిర్ లో."

"కళామందిరా?" దేన్నుద్దేశించి అన్నానో వెదుక్కుంటూ అన్నాడు పర బ్రహ్మం.

ఇంతలో వంటింట్లోనుంచి మా 'మేష్టారి' గొంతు విన్పించింది "టైం అవుతూంది త్వరగావెళ్ళిముందు టిక్కట్లు తీసుకురండి."

"అదేనండీ స్వామీ....అదే.... రెండో ఆట కార్యక్రమం విజయవంతంగా ముగించుకునీ...."

మళ్ళీ కెకు కెకు కెకు మన్నాడు పర బ్రహ్మం "ఛంపేస్తున్నారండి బాబూ— మీ ఉత్ప్రేక్షా మీరూ. ఊఁ ముగించుకునీ?"

"ఏవుందీ" లేస్తూ అన్నాను "ఆ తరు వాత సింపులే. లెఫ్ట్‌కి తిరగండి, లెఫ్ట్‌కి— బాగా గుర్తుంచుకోండి-"

జంటరోడ్లు దాటేక మన కిరాణా షాప్‌లో పని ముగించుకుని కళామతల్లికి యింకా అవతల లెఫ్ట్‌కి తిరగాలి. అక్కడ బోర్డుం టుంది. 'పరోప్కార్' అని అందులో."

"పరోప్కార్ కాదు. వాళ్ళకేం ఖర్మ బట్టింది ఆ బోర్డ్ పెట్టడానికీ పసుప్కార్ అండీ పసుప్కార్" కరక్ట్ ప్రొనన్సియే షన్ నేర్పుతూ అన్నారు మా మేష్టారు. "ఖర్మ యేం పరధ్యానవండి మీది. త్వరగా ముగించుకురండి- రెండో ఆటకి వెళ్దాం 'కళామతల్లి'లో 'పుణ్యంకొద్ది సంతానం' పిక్చర్."

బయటికి నడిచేను గుర్తుచేసుకుంటూ— జంటరోడ్లూ- కిరాణాషాపూ 'కళామతల్లీ' లెఫ్ట్‌కి లెఫ్ట్‌కి- పసుప్కార్.

మెట్లు యిట్లా దిగేను- అట్లా పర బ్రహ్మం కన్పించేడు. దూరంనుంచే 'తరువాత' అని సైగచేసి బయటికి నడి చేను.

జంటరోడ్లూ- కిరాణాషాపూ- ఎటసెట్రా క్రమం తప్పకుండా పనులు ముగించు కుంటూ పరబ్రహ్మంగారికేం చెప్పాలా అని ఆలోచించసాగేను.

లెఫ్ట్‌కి తిరిగి 'పసుప్కార్' బోర్డు చూడగానే మెరుపులాంటి ఒక ఆలోచన వచ్చింది. షాపతనితో చెప్పి రెండు చిన్న పొట్లాల్లో పసుపూ - కుంకుమా కట్టించి తీసుకున్నాను.

సామాను లెక్క అప్పజెప్పి తొంద రగా భోజనం ముగించుకుని కష్మీరీ బాబా డబుల్ యిలాచీతో వొక పాన్ తీసుకుని బుగ్గని దట్టించి సిగరెట్ వెలిగించి సిద్ధంగా కూర్చున్నాను.

ఎనిమిదింటికల్లా పరబ్రహ్మం రానే వచ్చేడు. "మహానుభావా!" రెండు చేతులు జోడించి అన్నాడు, "నీకోసం తిరిగి తిరిగి కాళ్ళు అరిగిపోతున్నాయి."

"సారీ పరబ్రహ్మంగారూ- తీరుబడి లేకుండా ఉందనుకోండి. నైట్ షిఫ్ట్."

"అదేలెండి, అదేలెండి" వ్యవహారం చిట్లుతుందేమోనని భయపడ్డాడిలా అన్నాడు పరబ్రహ్మం "వూరికే అన్నాను స్మండీ."

"అదేలెండి.' అన్నాను నేను.

"ఎవరూ- నేనా- ఆవిడా?"

అంతా అయిపోయిందిగదాని తేలిక పడ్డవాణ్ణల్లా మళ్ళీ ఈ ప్రశ్నతో గతుక్కు మన్నాను.

మళ్ళీ మా 'మేష్టారి'గొంతు వంటింట్లో నుంచి. "ఇద్దరూనండి స్వామీ. మీరు లెఫ్టుకీ మీ ఆవిడగారు రైటుకీ తిరగండి-" అన్నాను లేస్తూన్నవాణ్ణి కూర్చుని.

"లెఫ్ట్ రైటన్నమాట- ఆఁ తిరిగీ-?"

"ఇంకేవుంది— తిరిగి పడుకోండి హాయిగా-" లేచివెళ్ళి చిలక్కొయ్యకున్న చొక్కా జేబులోంచి రెండు పొట్లాలు తీసి యిస్తూ "ఈ పొట్లాలు దిండ్లకింద పెట్టుకునీ హాయిగా పడుకోండి."

నోరు తెరిచి "ఇంతే?" అన్నాడు పరబ్రహ్మం.

"ఇహ నిశ్చింతే" అన్నాను ప్యాంటు వేసుకుంటూ.

"మరయితే వస్తా. పొద్దున్న కలుస్తా." అని బయటికి నడిచేడు పరబ్రహ్మం.

జరిగిన సంగతంతా మా 'మేష్టారి'తో చెప్పేను. ఆవిడ వొకటే నవ్వు. తరువాత అన్నది- "ఏంటండీ మీ జోకూ మీరూ. పాపం ఆయన్ననవసరంగా ఆట పట్టించేస్తున్నారన్నమాట. స్నేహంలో అలా చెయ్యొచ్చా!"

"ఆట అని ఎందుకనుకుంటున్నావు-" సీరియస్గా అన్నాను "చూస్తూండు"

మర్నాడుదయం పరబ్రహ్మం నుంచి కాంప్లియన్స్ రిపోర్టు వచ్చింది.

కాలక్రమాన ఈ సంగతి కొన్నెల్లకి మరిచిపోయాము.

* * *

"టెలిగ్రాం" తలుపు మీద టకటక కొట్టేడు పోస్ట్మాన్. వెళ్ళి తలుపుతీశాను. టెలిగ్రాం అందుకున్నాను. రిజల్టు "మగ పిల్లవాడు. తల్లీ, పిల్లవాడూ కులాసా —హనుమాన్లు" నిరాశబడిపోయాను

ఇంతలో పరబ్రహ్మం రానే వచ్చాడు "కొంప మునిగింది మహానుభావా" టెలిగ్రాం అందించేడు

నా ముఖం నల్లబడిపోయింది- పరబ్రహ్మం ముఖంచూస్తే తెలుస్తూనేవుంది. ఇహ టెలిగ్రాం చూడటంకూడా ఎందుకు?

కాసేపు యిద్దరం మౌనంగా కూర్చున్నాక నెమ్మదిగా అన్నాను "పరబ్రహ్మంగారూ- అయాం సో సారీ- నా కేస్కూడా ఫెయిలై పోయింది. నా అనుమానం నేను లెఫ్ట్రైటుల విషయంలో తికమకపడి పోయానేమోనని."

పరబ్రహ్మంగారి ముఖంచూస్తే జాలి వేసింది నాకు. నామూలంగా అతనికి జరిగిన యిబ్బందికి పరిహారం గురించి ఆలోచించీ ఆలోచించి అన్నాను- "ఒక పని చేద్దాం పరబ్రహ్మంగారూ- మీ నాలుగో అమ్మాయిని మేం పెంచుకుంటాం. మా నాలుగో అబ్బాయిని మీరు పెంచుకోండి. ఏమంటారు?"

నీరసంగా నవ్విన పరబ్రహ్మం ముఖాన సన్నటి ఆశారేఖ మెదిలింది. "కానీ మీ ఇంట్లో వొప్పుకోవద్దూ?"

"అవన్నీ నా కొదిలేద్దురూ" కొంచెం తేలికపడి అన్నాను "వుండండి కాఫీనీళ్ళు పెట్టి వస్తాను"

"ఏడుకొండలవాడా, ఎంత పని చేశావు తండ్రీ" నిట్టూరుస్తూ టెలిగ్రాం అందుకున్నాడు పరబ్రహ్మం సెంటర్పీస్ మీది నుంచి.

వంటింటి తలుపు తెరుస్తూన్న నాకు పరబ్రహ్మం 'గావుకేక' విన్పించింది.

పరిగెత్తుకొచ్చిన నాకు సంతోషాతిరేకంతో రొప్పుతున్న పరబ్రహ్మం కనిపించేడు. "ఏంటండీ- ఏవైందీ?"

"అయ్యా ప్రళయమంత పొరబాటు జరిగింది. చూడండి- చూడండి" కింద మీద పడ్తూ అన్నాడు పరబ్రహ్మం "జాగ్రత్తగా చూడండి- ప్లేసాఫ్ యిస్తూ- మళ్ళీ తమాషా చేశాడండి బాబూ- ఈ పోస్ట్మాన్ తమాషా - మళ్ళీ మీది నాకూ నాది మీకూ యిచ్చి కూర్చున్నాడు."

ఆశ్చర్యమూ, నవ్వూ, సంతోషమూ కలగలిసి వచ్చినయ్ నాకు.

"మొత్తానికి కోయదొర చిట్కా పని చేసిందండోయ్- థాంక్స్- మెనీ థాంక్స్!"

నవ్వాపుకున్నాను. నిజంగానే కోయదొర చెప్పాడనుకుంటున్నాడు. పిచ్చి పరబ్రహ్మం-నిజానికీ చిట్కాకి క్రెడిటంతా మా శ్రీమతికి దక్కాలి, నిజంగా మరి.

పరబ్రహ్మం యింకా కోయదొరని తల్చుకొని తలకిందులౌతూనే వున్నాడు.

అతన్ని చూస్తే అన్పించింది ఈ మధ్య తరగతి ఉద్యోగుల్లో కన్పించే ఒక అసంగతమైన విషయం ఏమంటే- వాళ్ళు చేస్తూన్న వృత్తి స్వభావం ప్రభావం వాళ్ళ అభిప్రాయాలమీద కన్పించనే కన్పించదు. మరి కావడానికి పరబ్రహ్మం సైంటిస్! అగ్రి అపయిడ్ ఫిజిస్ట్!! ❁

పళ్ల డాక్టరు చెబుతున్నారు

పళ్లు, చిగుళ్ల సక్రమ సంరక్షణకోసం


పళ్లను బ్రష్ చేసుకోవడం ఎంత ముఖ్యమో,

చిగుళ్లను మాలిష్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం

ఫోర్హేన్స్ డబుల్ యాక్షన్

టూత్బ్రష్ వాడండి

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది




ఫోర్హేన్స్

టూత్ బ్రష్

ఇంటిల్లి పాది కోసం

అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్), జూనియర్,

Regd T.M: Geoffrey Manners & Co. Ltd. 256 F-122 TEL